



# నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**కీసర, జనవరి 3 (నేటి ప్రస్థానం) :** నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పలు వార్డులలో వివిధ అభివృద్ధి పనులకు నాయకులు శ్రీకారం చుట్టారు.అభివృద్ధి పనులను ప్రారంభించుటకు ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి స్థానిక కౌన్సిలర్లు పుష్పగుచ్చములు అందజేసి ఘన స్వాగతం పలికారు.మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7 వార్డులలో సుమారు156.20 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజీ పనులు,పార్కు అభివృద్ధి పనులకు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కమిషనర్ భాస్కర్ రెడ్డి,కౌన్సిలర్లు అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,కౌకుంట్ల అనంతరెడ్డి,గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్,నాయకులు మోకు జగన్మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్,గుండు మధుగౌడ్,ఉద్దేమర్రి మాజీ ఉపసర్పంచ్ నల్ల కృష్ణారెడ్డి,గండి అంజయ్య గౌడ్,శ్రీధర్, నిమ్మల శ్రీను,పెంటయ్య గౌడ్,కిష్టన్నగారి లింగం, భాషా భాయ్,రాధాకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.



